# కర్నూలు | నంద్యాల వార్త

11 అక్టోబర్ 2025 శనివారం పేజీలు 4


## రాయలసీమలో వైసిపి పార్టీ బలోపేతానికి.. కృషి చేస్తాం

**: శ్రీశైలం మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి**

**ఆత్మకూరు, అక్టోబర్11, ప్రభాతవార్త:**
రాయలసీమలో వైసిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని శ్రీశైలం నియోజకవర్గం వైసిపి మాజీ ఎంఎల్ఏ శిలా ్వ చక్రపాణిరెడ్డి అనా ్నరు. నంద్యాలలోని ఆర్కే కన్వెన్షన్ హాల్ నందు జిల్లా విస్తృత స్థాయి సంస్థాగత సమావేశానికి ముఖ్య అతిధులుగా రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హజరైయ్యారు. వైసిపి చేపట్టిన కోటీ సంతకాల సేకరణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ వైసిపి అదినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కోటీ సంతకాల సేకరణ కార్యక్రమం విస్తృతంగా చేపడతామన్నారు. జిల్లాలో ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అదోగతి పాలైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, నంద్యాల పార్లమెంట్ పరిశీలకులు ఎంఎల్‌సి కల్పలత రెడ్డి, నంద్యాల మాజీ ఎంపి పోచబ్రహ్మానందరెడ్డి, కర్నూలు పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్‌సి ఇసాక్‌బాష, మాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన్న రాజేంద్రనాద్‌రెడ్డి, బనగానపల్లె మాజీ ఎంఎల్ఏ కాటసాని రామిరెడ్డి, నంద్యాల మాజీ ఎంఎల్ఏ శిల్పా రవిరెడ్డి, ఆళ్లగడ్డ మాజీ ఎంఎల్ఏ గంగుల నాని, నందికొట్కూరు ఇంచార్జీ దార సుదీర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి పర్యటన.. విజయవంతం చేయండి

**- మాజీ ఎమ్మెల్యే కోట్ల సూజాత**

**బేతంచెర్ల, అక్టోబర్ 10, ప్రభాతవార్తః**
దేశ ప్రధాని నరేంద్రమోడీ ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయండంలో ప్రతిఒక్కరు కీలక పాత్ర వహించాలని కూటమి నాయకులకు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆమె టిడిపి, బిజెపి, జనసేన, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా దేశంలో ఎన్నడే లేనివిధంగా జిఎస్టీ దా ్వరా కులమతాలకు అతీతంగా రాయతీ కల్పించేవిధంగా నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతగా 16న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయలన్నారు. గ్రామాల వారిగా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక చొరవతీసుకొని ప్రజల్లో జిఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాన్ని వివరిస్తు ప్రధాని సభకు తరలివచ్చేవిధంగా అవగాహన కల్పించాలని కోరారు. ఆమెతో పాటు టిడిపి మండల కన్వీనర్ యల్లా నాగయ్య, పట్టణ అధ్యక్షులు బుగ్గనప్రసన్న లక్ష్మీ,సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి, నాయ్యవాది భాస్కర్‌రెడ్డి, రాఘవరెడ్డి, ఎరుకలి చెరువు శివ, అయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## రేషన్ బియ్యం కొంటాం.. పడి రూ.30..!

**- బహిరంగంగా రేషన్ బియ్యం కొని.. తరలిస్తున్న బియ్యం మాఫీయా**

**నందికొట్కూరు, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
ఎక్కడైన వీధులలోకి కూరగాయలు అమ్మా కూరగాయాలు అంటు వివిధ రకాల వస్తువులు అమ్ముకునేందుకు వస్తూంటారు. కానీ నందికొట్కూరులో ఇటీవలే పబ్లిక్‌గా రేషన్ కొంటాం అమ్మ పడి రూ.30లు అంటు వీధులలో తిరుగుతు కింటాళ్ళు కింటాళ్ళు కొని ఒక చోట చేర్చి రాత్రుల యందు లారీలలో(అల్వీన్) ఇతర రాష్ట్రాలకు తరలించి లక్షలాధి రూపాలు సొమ్ము చేసుకుంటున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు ఉదాసీనత ప్రదర్శిస్తుండడంతో బియ్యం మాఫీయా వారి ఆదాయం మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతున్నది. 1వ తేదీన చౌక డిపో నుండి కార్డులు దారులు ఇంటికి తీసుకొని పోయేలోగా వీధులలో బియ్యం మాఫీయా అనుచరులు ఇంటింటికి తిరుగుతు బియ్యం సేకరిస్తునన్నారు. పట్టణంలోనే కాదు వివిధ మండలాలలోని గ్రామాలలో సైతం వీరు ఇళ్ళ నుండి కొనుగోలు చేసి ఏర్పాటు చేసుకున్న గిడ్డంగులలో స్టాక్ పెట్టి రాత్రుల యందు లారీలలో ఇతర రాష్ట్రాలకు యథేచ్ఛగా తరలిస్తున్నారు. అంతేకాక కొన్ని చౌక దుకాణాలలో వారు బియ్యం వేయకుండా నగదు ఇస్తున్నారనే పుకార్లు వినిపిస్తున్నాయి. పర్యవేక్షించాల్సిన శాఖల వారు పూర్తిస్థాయిలో పట్టించుకోక పోవడం వలన బియ్యం మాఫియా తమ ఇష్టారాజ్యంగా లారీలలో పేదల బియ్యాన్ని తరలిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైన సంభంధింత అధికారులు దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.



## ప్రధాని పర్యటన.. ఏర్పాట్లు ముమ్మరం

**: రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

**కర్నూల్ హాస్పిటల్ అక్టోబర్ 10 ప్రభాతవార్త:**
ప్రధాని నరేంద్రమోడీ కర్నూలు జిల్లా పర్యటనకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నన్నూరు టోల్ ప్లాజా సమీపంలోని రాగమయూరి వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ప్రధాని ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ వీర పాండియన్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. ముందుగా స్టేజీ వద్ద జరుగుతున్న పనుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గ్యాలరీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ జరుగుతున్న పనుల వివరాలు వెల్లడించారు. హెలిప్యాడ్, వీవీఐపీ రోడ్లు, వీవీఐపీ పార్కింగ్ పనులు, పబ్లిక్ వచ్చేందుకు రోడ్లు, వాహనాల పార్కింగ్ పనుల పురోగతిని తెలుసుకున్నారు. నిర్దేశించిన గడువు కన్నా ముందే పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా విధులు కేటాయించిన ఐఏఎస్ అధికారులతో మంత్రి మాట్లాడారు.



## ప్రధానమంత్రి సభకు అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో.. కొనసాగుతున్నాయి

**: మూడు లక్షల మంది హాజరు అవ్వనున్నారు పదివేల బస్సులకు పార్కింగ్ సౌకర్యం - జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**



**కర్నూలు, అక్టోబర్ 10:ప్రభాతవార్త:**
ఈ నెల 16న జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు వేగవంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. శుక్రవారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ కలెక్టర్ డా. సిరి తెలిపారు: ప్రధానమంత్రి గారు ముందుగా ఓర్వకల్ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకొని, అక్కడి నుంచి శ్రీశైలంలో స్వామి దర్శనం అనంతరం నన్నూరు టోల్‌ప్లాజా సమీపంలోని రాగమయూరి వెంచర్‌లో నిర్వహించే "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" బహిరంగ సభలో పాల్గొంటారని చెప్పారు. ఈ సభ కోసం 40 ఎకరాల విస్తీర్ణంలో మూడు లక్షల మంది పాల్గొనే విధంగా వేదికను ఏర్పాటు చేశామని, మరో 347 ఎకరాల్లో దాదాపు 10 వేల బస్సులు నిలిపేలా 12 పార్కింగ్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అన్ని అంతర్గత రహదారుల పనులు రేపు సాయంత్రానికి పూర్తవుతాయని తెలిపారు. సభకు హాజరయ్యే ప్రజల సౌకర్యార్థం 15 లక్షల లీటర్ల త్రాగునీరు, మజ్జిగ, భోజన సదుపాయం, తగినంత వైద్య బృందాలు, టాయిలెట్లు వంటి అన్ని సౌకర్యాలు సమకూరుస్తున్నామని కలెక్టర్ డా. ఏ. సిరి వివరించారు.



## ఆలూరులో 30 ఏళ్ల చరిత్రను.. తిరిగి రాస్తాం..!

**: టిడిపి పార్టీలో అందరూ తన కుటుంబ సభ్యులు**
**: 2029లో ఆలూరులో తెలుగుదేశం జెండా ఎగరవేస్తం**
**: ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి**



**చిప్పగిరి, అక్టోబర్,10, ప్రభాతవార్త :**
ఆలూరు తెలుగుదేశం పార్టీకి కంచుకోటని 30 ఏళ్ల చరిత్రను తిరిగి రాస్తామని, టిడిపి పార్టీలో అందరూ తన కుటుంబ సభ్యులు అని, తాలూకాలో పార్టీ క్యాడర్లో ఎవరితో వర్గ విభేదాలు లేవని 2029 లో ఆలూరులో కచ్చితంగా తెలుగుదేశం జెండా ఎగరవేస్తామని ఆలూరు నియోజకవర్గం టిడిపి నూతన ఇంచార్జి వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. శుక్రవారం ప్రభాతవార్తతో ఇన్చార్జి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ, క్రీస్తుశేషులు దివంగత నేత వైకుంఠం శ్రీరాములు ఆలూరు నియోజకవర్గం గెలుపోటములను కనుసైగల్లో మల్లించి ఆలూరు అంటే వైకుంఠం, వైకుంఠం అంటే ఆలూరు అని రాష్ట్రంలో వినబడే విధంగా కనబడే విధంగా తెలుగుదేశం పార్టీలో పార్టీ కోసం పార్టీ అభివృద్ధి కోసం పనిచేశారు అన్నారు. దివంగత నేత వైకుంఠం శ్రీరాములు మరణం అనంతరం పార్టీ క్యాడర్ కోసం వైకుంఠం జ్యోతి శివప్రసాదులు ఆలూరు లోని అన్ని మండలాల్లో పార్టీ క్యాడర్ను కాపాడుకునే పనిలో నిమగ్నమై పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ కష్టపడే వారికి కచ్చితంగా స్థానం ఉంటుంది అనే నమ్మకంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై పార్టీపై నమ్మకంతో పార్టీ కోసం పార్టీ సభ్యత విషయంలోనూ, అన్నింటిలోనూ ముందాడుగులో ఉండడంతో కార్యకర్తలు వైకుంఠం అభ్యర్థిత్వాన్ని అన్ని మండలాల్లో బలపరిచినట్లు తెలిపారు. దీంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ వైకుంఠం ఆలూరులో క్రియాశీలకంగా పనిచేస్తుందని దృఢ సంకల్పంతో తనకు నియోజకవర్గం అప్పగించినట్లు తెలిపారు. దీంతో పార్టీ అధిష్టాన ఆదేశాల మేరకు నియోజకవర్గాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. టిడిపి పార్టీలోఏ కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా, అర్ధరాత్రి తనకు ఫోన్ చేసినా వారి సమస్యను పరిష్కరించుటకు కృషి చేస్తానన్నారు. మొన్న జరిగిన సమన్వయ కమిటీ సమావేశానికి నియోజకవర్గం నుండి అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలివచ్చి దిగ్విజయంగా జయప్రదం చేసినందుకు కూడా ప్రతి టిడిపి కుటుంబ సభ్యులకి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఆలూరులో త్రాగునీరు, రోడ్లు, వంటి మౌలిక వసతులకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని మండలాల్లోని గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు తెప్పించుకొని అభివృద్ధి చేస్తానని తెలియజేశారు. ఇకనుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆలూరులో ప్రభావం తగ్గుతుందని ఆమె జోస్యం చెప్పారు. అభివృద్ధి అంటే చంద్రబాబు నాయుడు, చంద్రబాబు నాయుడు అంటే అభివృద్ధి అని రాష్ట్ర ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. ఎందుకు నిదర్శనం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టి ప్రజలకు ఎవరు అభివృద్ధి చేస్తారో తెలిసే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. టిడిపి పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్త ధైర్యంగా వచ్చి పనులు చేసుకోవచ్చన్నారు. 2029 ఆలూరులో తెలుగుదేశం జెండా ఎగరడమే కాకుండా మరో 20 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంటుందన్నారు. వైకుంఠం దంపతులకు నియోజకవర్గ ప్రజలు అండదండలు ఉన్నంతవరకు అభివృద్ధికి వెన్నుకాడేదో లేదన్నారు. త్వరలో నియోజకవర్గంలో శిథిల వ్యవస్థలో ఉన్న రోడ్లను వాటి నిర్మాణాలకు సంబంధిత శాఖ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.



## బట్టమేకల సంరక్షణకు అన్ని విధాల.. సహకరిస్తాం

**- ఎమ్మెల్యేలు గౌరు చరితా, గిత్తా జయసూర్య**
**- బస్టర్డ్ రికవరీ కమిటీ ఏర్పాటు**

**మిడుతూరు, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
అంతరించి పోతున్న ది గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ బట్టమేక సంక్షరణకు అన్ని విధాల సహకరిస్తామని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మరియు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. శుక్రవారం మిడుతూరు మండలం రోళ్ళపాడు గ్రామంలో సొసైటి బస్టర్డ్ రికవరి ప్రోగ్రాం ప్రెసిడెంట్ మాండ్ర లింగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్టర్డ్ రికవరి కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, బిఎన్‌హెచ్‌ఎస్ డాక్టర్. సుజిత్‌నర్వాడే పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు బట్టమేక పక్షులు ఈ ప్రాంతంలో తిరగడడం వలన రోళ్ళపాడు అభయారణ్యం పేరు దేశమంత తెలిసిందని, ఎంతో ప్రాముఖ్యత పొందిందని అలాంటి నేడు అంతరించి పోవడం పట్ల అందరు స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని డిప్యూటి సి.ఎం. పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందని ఆయన త్వరలో రోళ్ళపాడు సందరి ్శంచడం జరుగుతుందని ఎమ్మెల్యే జయసూర్య తెలిపారు. మాండ్ర లింగారెడ్డి మాట్లాడుతు ఈ ప్రాంతంలో బట్టమేకల సంరక్షణకు కమిటీ తరుపున అన్ని చర్యలు తీసుకుంటామని బట్టమేకలు తిరిగి ఇక్కడికి రావడానికి అధికారులతో చర్చించి రోళ్ళపాడును తిరిగి పర్యాటక కేంద్రంగా తయారు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, బ్రాహ్మణ కొట్కూరు సింగిల్ విండో చైర్మన్ హారిసర్వోత్తమరెడ్డి, టిడిపి మండల కన్వీనర్లు మోహన్‌రెడ్డి, మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, టిడిపి నాయకులు స్వామిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, శివరామిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.






## ప్రధానమంత్రి శ్రీశైలం పర్యటనను.. విజయవంతం చేయండి

**నంద్యాల, అక్టోబరు 10, ప్రభాతవార్తప్రతినిధి**
బారత ప్రదానమంత్రి నరేంద్రమోడీ ఈ నెల 16న శ్రీశైలం పుణ్యక్షేత్రానికి విచ్చేస్తున్న నేపధ్యములో అయన పర్యటనను అందరూ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎటువంటి లోపాలు లేకుండా విజయ వంతము చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అధికారును అదేశించారు. శుక్రవారము కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాల్లో ప్రదాన మంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈసందర్బముగా జిల్లా కలెక్టరు రాజకుమారి మాట్లాడుతూ ప్రతి శాఖ సమన్వయముతో పని చేసి అప్పగించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ప్రదానమంత్రి పర్యటనకు సంబందించి సున్నిపెంటలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ పునులను అత్యవసరముగా పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుండి ప్రదాన మంత్రి పర్యటించే ప్రదేశాల దాకా రహదారుల అబివృద్ధి పారిశుద్యము లైటింగు, పార్కింగ్ వటంఇ అన్ని అంశాల్లోచిత్తశుద్దితో పని చేయాలని చెప్పారు. పర్యటన సమయములో గ్రీన్ రూమ్‌లో ప్రదానమంత్రి కార్యాలయంలో లబించే సదుపాయలు సమానముగా ఉండేలా పంచాయితీరాజ్ ఇంజనీర్లు ఏర్పాట్లు చేయాలని అమె అదేశించారు. అత్యవసర వైద్య సేవలకు నిపుణులైన వైద్యుల బృందాలను నియమించాలని అంబులెన్సులు అత్యవసరమైన వైద్య పరికరాలు సిద్దంగా ఉంచాలని జిజీహెచ్ సూపడెంట్ డిసిహెచ్ఎస్ అదికారులను అమె అదేశించారు. భ్రమరాంబ గెస్టు హౌస్ మరియు దేవస్థాన పరిదిలో ఎటువంటి విద్యుత్ అంతరాయము లేకుండా చర్యలు తీసుకోవాలని ఎపి ఎస్పిడిసిఎల్ అదికారులను అదేశించారు. అలాగే పర్యటన ప్రాంతం అంతటా శుబ్రతతో సుందరముగా తీర్చిదిద్దాలని శానిటేషన్ అదికారులను అదేశించారు. పార్కింగ్ స్థలాలు బారిగేడింగ్ తాగనీటిసరఫరా భద్రతా ఏర్పాటు రవాణా సౌకర్యాల సమన్వయంవంటి అంశాలు అత్యంత ప్రాదాన్యతతో తీసుకుని పూర్తి చేయాలన్నారు. ప్రతిశాఖ నోడల్ అదికారిని నియమించి రోజువారి పురోగతి నివేదిక సమర్పించాలన్నారు. పర్యటన సమయంలో ఏ చిన్న లోపంచోటు చేసుకోకుండా అదికారులు క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షణ చేయాలన్నారు. ఇది జిల్లాకు గౌరవకరమైన ప్రతిష్టాత్మకమైన పర్యటన శ్రీశైలం దేవస్థాన పవిత్రతకు తగిన విదంగా ఏర్నాట్లు చేయలన్నారు. ఈసమావేశములో డిఅర్ఓరాంనాయక్, అర్డిఓ విశ్వనాదు, స్పెషల్ డిప్యుటి కలెక్టర్లు వివిదశాఖల అధికారులు పాల్గొన్నారు.



## సబ్సిడీ శెనగ పప్పు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**పత్తికొండ, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చిన్నహుల్తి గ్రామంలో సబ్సిడీ శెనగపప్పు విత్తనాలను నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ రైతులకు పంపిణి చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతు రబి సీజన్‌కి సంభంధించి పప్పు శెనగ విత్తనాలు రైతులకు సకాలంలో అంధించడం చాల సంతోషంగా ఉందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని సూచించచారు. వ్యవసాశాఖ ద్వారా అంధించే డ్రోన్ల సబ్సిడి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పప్పు శెనగ క్వింటాల్ పూర్తి ధర రూ.7800లని సబ్సిడితో రూ.1950కి ఇస్తున్నట్లు ఏవో వెంకట్రాముడు తెలిపారు. నానో ఎరువుల గురించి అధికారులు రైతులకు అవగామాన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిన లోకనాథ్, రంగయ్య, మల్లికార్జున, పరిపూర్ణగౌడ్, తిప్పయ్య, వ్యవసాయ విస్తరణాధికారి రియాజ్‌బాష, విహెచ్ఎ రంగచారి, ఎంపిఈఓ ప్రియాంక, రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



## మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తే ఊరుకోం..

**- ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి**

**దేవనకొండ, అక్టోబరు10, ప్రభాతవార్త;**
రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను పీపీపీ విధానం ద్వారా ప్రైవేటీకరణ చేస్తే ఊరుకోబోమని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. శుక్రవారం మండలకేంద్రమైన దేవనకొండలోని టర్నింగ్ వద్ద కూటమి ప్రభుత్వ తీరుకు నిరసనగా చేపట్టే కోటి సంతకాల సేకరణ కార్యక్రమ వాల్‌పోస్టర్లను ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుంచి నవంబర్ 22వ తేదీ వరకు రచ్చబండ సంతకాల సేకరణ, అక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు, నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, నవంబర్ 23న నియోజకవర్గాల నుంచి జిల్లా కేంద్రాలకు సంతకాల పత్రాలు, నవంబర్ 4న జిల్లా కేంద్రాల నుంచి పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలింపు, గవర్నర్‌కు సంతకాల సేకరణ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కోటి సంతకాల సేకరణలో కార్యక్రమంలో విద్యార్థులు, అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం పీపీపీ విధానాన్ని రద్దు చేసేంతవరకు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు బుసినే చంద్రశేఖర్, జెడ్పీటీసీ కిట్టు, వైసీపీ మండల నాయకులు కప్పట్రాళ్ల దివాకర్‌నాయుడు, లుముంబా, నారాయణరెడ్డి, రామాంజనేయులు, అంజి తదితరులు పాల్గొన్నారు.



## ద్విచక్రవాహనాన్ని ట్రాక్టర్ ఢీకొనడంతో యువకుడు స్పాట్ డెడ్

**బేతంచెర్ల, అక్టోబర్ 10, ప్రభాతవార్తః**
మండల పరిధిలోని గోర్లగుట్టులో శుక్రవారం ద్విచక్రవాహనాన్ని ట్రాక్టర్ ఢీకొనడంతో ఎం నరేంద్రనాథ్ రెడ్డి (29) అనే యువకుడు స్పాట్ డెడ్ అయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన నరేంద్రనాథ్‌రెడ్డి సుబ్బ ద్విచక్రవాహనంపై వెళ్తుండగా బనగానపల్లె మండలం పలుకూరు నాపరాయి గనుల నుండి బేతంచెర్ల వైపు నాపరాళ్ళ లోడ్‌తో వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో నరేంద్రనాథ్‌రెడ్డి అక్కడికక్కడే మృతిచెందారు. సుబ్బు గాయాలకు గురయ్యారు. అలాగే మరో బాలిక రజని కాలుపై ట్రాక్టర్ టైర్లు ఎక్కాయి. ఈఘటన పై మృతుని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని బేతంచెర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.



# ప్రధానమంత్రి పర్యటన విజయవంతం చేయాలి



**కర్నూలు అర్బన్, అక్టోబర్ 10, ప్రభాతవా**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనకు సంబంధించిన పొదుపు లక్ష్మీ మహిళలను సమావేశానికి పంపడానికి కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో పొదుపు లక్ష్మి గ్రూప్ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొ న్న పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి, కల్లూరు ఎంపీడీవో జి నాగ శేషాచల రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో ఆఫీస్ నందు గ్రామ సమాఖ్య బుక్ కీపర్ లకు మరియు మండల సిసి ఎపిఎం, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్., ఏపీవో మరియు వివిధ గ్రామాల పంచాయతీ సెక్రెటరీ లకు . ప్రధానమంత్రి కార్యక్రమం దాదాపుగా 3 లక్షల మందితో జరగబోతుందని అందులో భాగంగా మన కల్లూరు మండలం నుండి దాదాపుగా 7000 మంది మహిళలు, 3000 మంది గ్రామీణ ఉపాధి పథకం కింద పనికి వెల్లే వాళ్లను తరలించి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అంతేకాకుండా వివో ఏల విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గతంలో ఉన్న జీవో వివోఏ ల కాలపరిమితి మూడు సంవత్సరాలు జీవోని రద్దు చేయడం జరిగిందనీ దీనివల్ల వివో ఏలకు ఉద్యోగ భద్రత ఏర్పడిందనీ తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి, మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి, స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం, డ్వామా ఏపిఓ, వ్యవసాయ శాఖ సిబ్బంది, వెలుగు సీసీలు, పంచాయతీ సెక్రటరీలు మరియు వివోఏలు పొదుపు లక్ష్మి మహిళలు పాల్గొన్నారు.

## సంజామల నుండి రాంకో వరకు ఎలక్ట్రికల్ లైన్ చార్జ్

**కొలిమిగుండ్ల, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని కల్వటాల గ్రామ సమీపంలో ఉన్న రాంకో సిమెంట్ పరిశ్రమకు సంజామల నుండి రాంకో వరకు సుమారు 22 కిలోమీటర్ల రైల్వే ఎలక్ట్రికల్ లైన్‌చార్జ్‌చేసిన కోవెలకుంట్ల ఎస్ఎస్ఈ టిఆర్డీ వీరభద్రయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఎలక్ట్రికల్ లైన్ 25 వేల ఓల్టల సామర్థ్యంతో సంజామల, కానాల, మంగపల్లి, గిద్దలూరు, రెడ్డిపల్లి, రామిరెడ్డిపల్లి గ్రామాల మీదుగా రాంకో ఫ్యాక్టరీ వరకు ఈలైన్ నిరి ంచారు. రాంకో హెడ్ అడ్మిన్ రామరాజు, యూనిట్ హెడ్ మీనాక్షీ సుందరం పాల్గొన్నారు.

## శనగల కోసం రైతుల కష్టాలు

**కొలిమిగుండ్ల, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**
కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని రైతుసేవా కేంద్రంలో కొలిమిగుండ్ల, మీర్జాపురం రైతులకు శుక్రవారం సబ్సిడీ శనగలు ఇస్తారని కొలిమిగుండ్ల మండల రైతుసేవా కేంద్రానికి రైతులందరు చేరుకోవడం జరిగింది. శనగల కోసం రైతులు డబ్బులు నగదు రూపంలో తమ జేబుల్లో పెట్టుకొని రైతుసేవా కేంద్రం వద్దకు వెళ్లారు. తీరా శనగలు ఇచ్చే సమయానికి రైతులు కేవలం ఫోన్ పే ద్వారా డబ్బులు చెలి ంచాలని వ్యవసాయ అధికారులు అదేశాలు జారీచేయడంతో వారి కష్టాలు అంతాఇంత కావు. ప్రస్తుతానికి రాయలసీమగ్రామీణ బ్యాంకు వారు శుక్రవారం సాయంత్రం 6 గంటల నుండి 13వ తేది సాయంత్రం 6 గంటల వరకు లావాదేవిలు నిలిపివేయడం వల్ల రైతులు అష్టకష్టాలు పడాల్సి న పరిస్థితి ఏర్పడిందని పలువురు రైతులు వాపోతున్నారు. డబ్బులు నగదు తీసుకొని వారు అగ్రికల్చర్ అధికారులు బ్యాంకులో డిపాజిట్‌చేస్తే రైతులకు సమస్య ఉండదని పలువురు రైతులు వాపోతున్నారు. ఇవే కాకుండా కొంతమంది రైతులు శనగలు కావాలని అధార్‌కార్డు, పొలం పాస్‌బుక్కుతీసుకుపోతే కంప్యూటర్‌లో చెక్‌చేస్తే మీరు శనగలు తీసుకున్నట్లు ఇక్కడ చూపిస్తుందని రైతులకు తెలియజేస్తున్నారు. మేం శనగలే తీసుకోకపోతే మా శనగలు ఏవరు తీసుకున్నట్లు అని పలువురు రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని రైతే వెన్నముక అనే ప్రభుత్వం అన్నివిధాల రైతులకు మేలు జరిగే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు అదేశాలు జారీచేయాలని పలువురు రైతులు తెలియజేస్తున్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన కోట్ల కవితమ్మ

**కోడుమూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**



రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్, కమ్యూనికేషన్, రియల్ టైమ్ గవర్నెన్స్, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌ను మంగళగిరిలో ఇటీవల మర్యాద పూర్వకంగా కోడుమూరు మండల టీడీపీ మహిళా నాయకురాలు కోట్ల కవితమ్మతో పాటు తనయుడు యువనేత కోట్ల కౌశిక్‌రెడ్డిలు కలిశారు. ఈ సందర్భంగా వారు ఇక్కడి రాజకీయ పరిస్థితుల గురించి నారా లోకేష్‌కు విన్నవించినట్లు తెలిపారు. అంతే గాక రాష్ట్ర వ్యాప్తంగా ఇది వరకు ప్రకటించిన నామినేటెడ్ పదవుల ఎంపికలో కోడుమూరు నియోజకవర్గంకు సరైన ప్రాధాన్యత ఇవ్వాలని కూడా కోరడం జరిగినట్లు తెలియజేశారు. వీటిపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించి అందరికీ న్యాయం చేస్తామని హామిచ్చినట్లు వివరించారు. మంత్రిని కలిసిన వారిలో కోడుమూరు టీడీపీ నాయకులు లింగం చిన్న లక్ష్మయ్యశెట్టి, మంగళి శివలు ఉన్నారు.

## ఉపాధ్యాయుడిపై దాడి చేయడం హైయమైన చర్య

**ఆత్మకూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**




విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించే ఉపాధ్యాయుడిపై పాఠశాలలో దాడి చేయడం హైయమైన చర్య, అమానుషం అని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్‌నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోనెగండ్ల మండలం గాజులదిన్నె గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు పని చేయుచున్న ఉపాధ్యాయుడు చెన్న బసవరాజుపై అదే పాఠశాలలో 4వతరగతి చదువుతున్న విద్యార్థి యొక్క తండ్రి శుక్రవారం ఆకస్మికంగా దాడి చేయడం, అమానుష చర్య దీనిని రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ సంఘం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని పిల్లలకు విద్యాబుద్దులు నేర్పించే ఉపాధ్యాయుడిపై దాడి చేసిన విద్యార్థి తండ్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి చర్యలు పాఠశాలలో పునరావృతం కాకుండా ఉపాధ్యాయుల రక్షణకై కఠిన చట్టాలు రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రైతు సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

**ఆత్మకూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్‌లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని సుదర్శన వర్మ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అక్టోబర్ 11, 12 తేదిలలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా 2వ మహసభలు ఆత్మకూరు పట్టణంలో జరుగుతున్నాయని ఈ మహసభలకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జాతీయ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు రమేష్‌కుమార్, రైతాంగ ఉద్యమ నాయకులు, ప్రముఖులు హజరవుతున్నారన్నారు. జిల్లాలో వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు లిప్టల కోసం ఉద్యమాలు చేపట్టి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంగా సాధించడం జరిగిందన్నారు. మెట్ట ప్రాంతాలకు ఎత్తిపోతాల పథకాల అమలు కోసం, జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ఈ మహసభలకు నంద్యాల జిల్లాలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు వెంకటేశ్వరరావు, వీరన్నలు పాల్గోన్నారు.

## బిజెపి కార్యకర్తను పరామర్శ..

**నందవరం, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**



బిజెపి కార్యకర్త రామలింగడును మండల బిజెపి నాయకులు, దేశ నెట్వర్క్ అధ్యక్షుడు దేశాయ్ గురు రాజారావు పరామర్శించారు. మండల పరిధిలోని మిట్ట సోమాపురం గ్రామానికి చెందినటువంటి బిజెపి కార్యకర్త రామలింగడు సుమారు కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలిసిన వెంటనే ఎమ్మిగనూరు శక్తి నర్సింగ్ హాస్పిటల్ కు వెళ్లి ఆరోగ్యపరిస్తిని తెలుసుకుని అలాగే ఆయన తొందరంగా కోలుకోవాలని ఆ భగవంతుడికి ప్రార్థించారు. ఆరోగ్యంపై ఎలాంటి చింతలు చేయవద్దని కార్యకర్తకు భరోసా ఇచ్చారు. ఈయన వెంట మాజీ సర్పంచు రామన్న గౌడు, కె శివ, దానియల్, దండు వీరేష్ పాల్గొన్నారు.

## నూతన జీఎస్టీ 2.0తో గణనీయంగా తగ్గనున్న ధరలు

**గోనెగండ్ల, అక్టోబరు 10, ప్రభాతవార్త :**



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల ప్రకటించిన జీఎస్టీ2.0తో గణనీయంగా నిత్యవసర వస్తువులు, ఎలెక్ట్రానిక్ వస్తువుల, మరియూ ఇరత సామాగ్రి ధరలు తగ్గనున్నాయని ఎంపీడీవో మణిమంజరి, మేజర్ సర్పంచ్ హైమావతి అన్నారు.శుక్రవారం గోనెగండ్లలో నూతన జీఎస్టీ 2.0పై ప్రజలలోకి తీసుకేళ్లి అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ2.0తో వ్యాపార రంగంలో కీలక మార్పులు వస్తున్నాయని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న ఈ నిర్ణయ ం వల్ల దేశ వా వ్యాప్తంగా అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందన్నారు.ఈ పన్ను రేట్లు హేతుబద్దికరణ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.2లక్షల కోట్లు అదనపు ప్రయోజనం కలుగుతుందన్నారు.ఈ విధానం వల్ల ప్రతి కుటుంబానికి రూ.15000 వరకు ఆదా ఉంటుందన్నారు.జీఎస్టీపై ప్రజలలో అవగాహన కల్పించాలని ఉద్యోగులకు,ప్రజలను,రాజకీయ నాయకులను వారు కోరారు. పలు గ్రామాల కార్యదర్శులు సతీష్, సచివాయల సిబ్బంది పాల్గొన్నారు.

## గుంతల రోడ్లను పూడ్చేందుకు ముందుకొచ్చిన రైటర్డు ఉపాధ్యాయుడు

**- అభినందించిన ప్రజలు**

**గూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**



గూడూరు నగర పంచాయతీలో నెలకొన్న గుంతల రోడ్ల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వీటిపై నగర పంచాయతీ అధికారులు గుంతల రోడ్లకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో రహదారులు ఎక్కడ పడితే గుంతలు ఏర్పడడంతో వాటి మధ్య సాగే రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. అంతే గాక ఈ మార్గన రహదారులు సజావుగా లేక పోవడంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుతున్నాయి. ఇలాంటి గుంతల వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులపై స్థానిక నగర పంచాయతీ అధికారులు దృష్టికి తీసుకుపోయిన ఏ మాత్రం పట్టించుకోక పోవడం గమనార్హం. దీంతో వీటిని చూసిన పట్టణానికి చెందిన రిటైర్డు ఉపాధ్యాయులు నాగరాజు చలించి ముందుకొచ్చారు. పలు చోట్ల గుంతలు ఏర్పడిన రహదారులకు స్వంత ఖర్చులతో వాటిని పూడ్చేందుకు పనులు చేపట్టారు. వీటిని చూసిన స్థానికులు రిటైర్డు టీచర్ ఔదార్యంకు అభినందించారు. గుంతలు ఏర్పడ్డ రహదారులకు అధికారులు చర్యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలం చెందారు. ఇలాంటి వాటికి తానునున్నానని చాటిచెప్పుతూ ప్రజల ఇబ్బందులపై స్పందించి స్వంత ఖర్చులతో గుంతలను పూడ్చేందుకు శ్రీకారం చుట్టడం స్థానిక ప్రజలు హర్షించారు.

## ప్రజాప్రతినిధులు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

**- ఎంపీడీఓ వరలక్ష్మి**

**హోలహర్వి, అక్టోబరు 10, ప్రభాతవార్త ;**




గ్రామాలను అభివృద్ధి చేయడంలో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని ఎంపీడీఓ వరలక్ష్మీ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నెట్టికంటమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలను ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, తాగునీటి తదితర అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి మంజూరైన నిధులతో గ్రామాలను అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. మండలంలోని కొక్కరచేడు, సిద్ధాపురం, నిట్రవట్టి గ్రామాల రోడ్లు మరమ్మతులు పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు పీఆర్ ఏఈ సోమన్న తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ నాగేష్, ఆర్ఎస్ డీటీ బ్రహ్మయ్య, ట్రాన్స్‌కో ఏఈ జంబన్న, ఏపీఓ చక్రవర్తి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌభాగ్యలక్ష్మి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది

**- హెచ్ఎం మధుసూధనరావు**

**పగిద్యాల, అక్టోబరు 10, ప్రభాతవార్త :**



క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందుతుందనీ జెడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధు సూధనరావు అన్నారు. స్థానిక జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో మండల స్థాయి బాలికల క్రీడాపోటీలను శుక్రవారం హెచ్ఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలవల్ల శరీరక ధ్రుఢత్వం, మానసిక వికాసం పెంపొందుతుందన్నారు. క్రీడలద్వారా ఆత్మవిశ్వాసం పెరగడంతోపాటు సమూహంలో పనిచేసే నైపుణ్యం పెరుగుతుందన్నారు. మండల కన్వీనర్ చంద్రమోహన్ మాట్లాడుతూ మండల స్థాయిలో కబడి, ఖో-ఖో, వాలీబాల్, చెస్, యోగ, బాల్‌బాడ్మింటన్, అథెలిటిక్స్ పోటీలలో ప్రతిభను కనబరిచిన బాలికలు డివిజన్ స్థాయి, జిల్లాస్థాయిలో ప్రతిభను కనబరిచిన బాలికలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకావడం జరుగుతుందన్నారు. కావున ప్రతిభావంతులైన క్రీడాకారిణిలుగా రాణించాలనీ ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు తెలిపారు. కస్తూర్బా, మోడల్‌స్కూల్, జెడ్పీపాఠశాల బాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా విద్యాలయం వ్యాయామ ఉపాధ్యాయురాలు సావిత్రి, క్రీడాశ్రీ పితాంబరెడ్డి, మోడల్‌స్కూల్, జెడ్పీపాఠశాల టీచర్లు పాల్గొన్నారు.

## జిఎస్టీ 2.0తో అందరికి మేలు జరుగుతుంది

**- డిసిటిఓ శ్యామల**

**వెల్దుర్తి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆవిష్కరించిన జిఎస్టీ 2.0తో అందరికి మేలు జరుగుతుందని డిసిటిఓ శ్యామల అన్నారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమావేశ భవనంలో ఎంపిడిఓ సుహాసినమ్మ అధ్యక్షతన శుక్రవారం జిఎస్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిటిఓ శ్యామల మాట్లాడుతూ జిఎస్టీ ట్యాక్స్ తగ్గించడం వల్ల వస్తువు యొక్క విలువ తగ్గి ప్రజలకు అందుబాటులో వస్తువులు లభిస్తాయన్నారు. మొబైల్స్, ఎలక్ట్రానిక్స్ వస్తువులైన టీవీలు ధరలు తగ్గాయన్నారు. ఆమె జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు, అధికారులతో కలిసి సూపర్ జిఎస్టీ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు, ఎంపిడిఓ సుహాసినమ్మ, ఏపిఎం అనురాధ, ఏపిఓ లక్ష్మన్న, జిఎసీ ప్రాక్టిషనర్ చాటకొండ కార్తీక్ కుమార్, విఓఏలు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై అఘాయిత్యాలకు పాల్పడొద్దు

**- ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.ఎల్.సాయిసుభాష్**

**ఆదోనిలీగల్, అక్టోబరు 10, ప్రభాతవార్త;**




విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై బలవన్మరణాలకు పాల్పడొద్దని ఆదోని ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.ఎల్.సాయిసుభాష్ అన్నారు. శుక్రవారం ఆదోని పట్టణంలోని డీఈఐసీలో మండల న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల దృష్టి సారించాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. చిన్నచిన్న విషయాలకు మానసికంగా కుంగిపోరాదన్నారు. ధైర్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. మానసిక ఆరోగ్య సమస్యలు ఉంటే సైకాలజిస్టులను సంప్రదించి కౌన్సెలింగ్ తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలపై శ్రద్ధ పెట్టి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. పిల్లల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సూపరింటెండెంట్ డా.నాగరాజు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ సత్యవతి, ఆప్తమాలజిస్ట్ డాక్టర్ పద్మాకర్, సైకాలజిస్ట్ పుల్లం రాజు, డీఈఐసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి రూ.25 వేలు విరాళం

**బనగానపల్లె, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



మండలంలో వెలసిన శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కొరకు నంద్యాల జిల్లా మిట్నాల గ్రామ వాస్తవ్యులు సద్దల నాగసుదర్శన్‌రెడ్డి వారి ధర్మపత్ని అంజనమ్మ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.25 వేలు డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలునిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ముద్దాయికి జైలు శిక్ష విధిస్తూ తీర్పు

**ఆదోనిలీగల్, అక్టోబరు 10, ప్రభాతవార్త ;**



జూపాడుబంగ్లా మండలకేంద్రానికి చెందిన ముద్దాయి ఎస్.ఎహస్సేన్‌సామెబ్‌పై నేరం రుజువు కావడంతో రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ ఫస్ట్ అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి లీలాసాయి సుభాష్ తీర్పునిచ్చినట్లు తాలూకా పోలీసులు శుక్రవారం తెలిపారు. ఆదోని తాలూకా పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 74/2017 యూ/ఎస్ 304(ఏ) ఐపీసీ కేసులోముద్దాయి ఎస్.ఎహసేన్‌సామెబ్‌పై కేసు నమోదయ్యిందన్నారు. సదరు వ్యక్తి 22-11-2017వ తేదీన ఆదోని-ఎమ్మిగనూరు రహదారిలో రాజానగర్ వద్ద యాక్సిడెంట్ జరుగగా, ఆదోని పట్టణం ఏపీహెచ్‌బీ కాలనీకి చెందిన కె.గోపీకృష్ణ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతుడి భార్య కె.అంజనాదేవి తాలూకా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్.హుసేన్‌సాహెబ్‌ను కోర్టులో హాజరుపరచడం జరిగిందన్నారు. 8 ఏళ్ల పాటు సాగిన కోర్టు వాయిదాల అనంతరం శుక్రవారం జడ్జి లీలాసాయి సుభాష్ తుది తీర్పు వెలువరించారన్నారు. ముద్దాయి ఎస్.హుసేన్‌సాహెబ్‌కు 2 సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారని తాలూకా పోలీసులు తెలిపారు.

## యాగంటి ఆలయంలో హుండి లెక్కింపు

**బనగానపల్లె, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వర దేవస్థానంలో శుక్రవారం హుండి లెక్కింపు తనిఖీ అధికారి పి హరిచంద్రారెడ్డి ఆలయ కార్యనిర్వాహణాధికారి పాండురంగారెడ్డి, యాగంటి పల్లె ఉప సర్పంచ్ బండి మౌలీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. 90 రోజుల కాలానికి సంబంధించిన హుండి లెక్కింపు నిర్వహించగా నగదు రూపేన రూ.20,46,031ల, 650 గ్రాముల వెండి, మిశ్రమ వస్తు వులు స్వామివారికి భక్తులు చెల్లించారని తనిఖీ అధికారి తెలిపారు. రామశేఖర్, భరతుడు, రామసేవ సమితి వారు అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణశర్మ, ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్, సేవకులు పోలీసు అధికారులు, హెడ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యం కోసం వ్యాయామం అలవాటుచేసుకోవాలి

**ఆళ్లగడ్డ, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



మానసిక ఆరోగ్యం కోసం ప్రతిఒక్కరు రోజు వ్యాయామం అలవాటుచేసుకోవాలని డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ అఫీసర్ వెంకటరమణ తెలిపారు. శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని జి జంబులదిన్నె అంగన్ వాడీకేంద్రంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి ప్రతిరోజు వ్యాయామం, ధ్యానం, యోగా అలవాటుచేసుకోవాలన్నారు. జీవన చర్యల వల్ల వచ్చే సమస్యలు చెడు అలవాట్లు చేడు ఆలోచనలు తీర్చలేని ఆర్థికసమస్యలు దీర్ఘకాల అనారోగ్య సమస్యలు వంటి చర్యల వల్ల మానసిక ప్రశాంత కోల్పోతామన్నారు. ఆరోగ్యసిబ్బంది హేమలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం తగదు

**ఆదోనిలీగల్, అక్టోబరు10, ప్రభాతవార్త;**




ప్రభుత్వ విద్య చదవాలనుకునే విద్యార్థుల ఆశలను కూటమి ప్రభుత్వం చిద్రం చేస్తుందని మెడికల్ సాధన కమిటీ కన్వీనర్ శ్రీనివాసులు విమర్శించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆదోని ప్రభుత్వ మెడికల్ కళాశలను ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించాలని మెడికల్ కళాశాల సాధన కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎమ్మిగనూరు టర్నింగ్ నుంచి సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ఎత్తున ప్రదర్శన చేపట్టారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల సాధన కమిటీ గౌరవాధ్యక్షులు దేశెట్టి ప్రకాష్, శబరి బాషా, కో కన్వీనర్ దస్తగిరి, అఖండ, సోమశేఖర్, తిరుమలేష్, బాలు, రమేష్, శ్రీనాథ్, వెంకటేశులు మాట్లాడుతూ ఆదోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భవిష్యత్‌లో అందరూ కలిసికట్టుగా పోరాటం చేస్తామన్నారు. అప్పటి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ఆదోని ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఆ మెడికల్ కళాశాలను పీపీపీ విధానంలో ప్రైవేట్‌కు అప్పగించేందుకు పూనుకోవడం తగదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పీపీపీ విధానాన్ని విరమించుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజయ్, ఉమాకాంత, శశి, అరుణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి పునాది-సిడిపిఓ లూక్

**వెల్దుర్తి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**



ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది అని సిడిపిఓ లూక్ అన్నారు.మండలంలోని చెర్లకొత్తూరు గ్రామంలో శుక్రవారం పోషణ మాహ్ -2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిడిపిఓ లూక్, సూపర్‌వైజర్ సరస్వతి హాజరయ్యారు. వారు పోషణమాసం గురించి బాలింతలకు, తల్లుకు,గర్భిణీలకు అవగాహన కల్పించారు. ఆకుకూరలు, పోషకాహారం భోజనంలో తీసుకోవాలన్నారు. చిన్నారులకు వారు అన్నప్రసాన చేశారు.బేటి పడావో-బేటి బచావో గురించి వివరించారు. సిడిపిఓ లూక్, సూపర్‌వైజర్ సరస్వతి, అంగన్‌వాడీకార్యకర్త వరలక్ష్మీ, మద్దమ్మ, పద్మావతి, మహేశ్వరి, పద్మావతమ్మ, నాగమద్దమ్మ, హెల్పర్లు స్రవంతి, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

# ఎలాంటి ప్రయోజనాలు ప్రకటించకుండా..పర్యటన ఎందుకు..!?

- రాయలసీమ ప్రత్యేక ప్యాకేజి సంగతి ఏమిటి - కొండంత వసూలుచేసి గోరంత రాయితీ కల్పించేందుకు సభలా - జీఎస్టీ వసూలుచేసింది రూ.55 లక్షల కోట్లు - రాబోయేదాంట్లో కల్పించబోయే రాయితీ రూ.48 వేల కోట్లు - ప్రజలు ప్రధానమంత్రి పర్యటన వ్యతిరేకిస్తు గో బ్యాక్ నరేంద్ర మోధీ అని విజయవంతం చేయాలి - సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు




**బేతంచెర్ల, అక్టోబర్ 10, ప్రభాతవార్త ః** విభజన జరిగిన రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనాలు ప్రకటించకుండా ప్రధాన మంత్రి పర్యటన ఏమిటని ప్రత్యేక ప్యాకేజీ సంగతేమిటి అని తెలియ చెప్పకుండానే గోరంత రాయితీ కల్పించనున్న జీఎస్టీపై బహిరంగ సభలు నిర్వహించుకునేందుకు ప్రధాని రావడం సిగ్గుచేటని దీనిని వ్యతిరేకిస్తు ప్రజలందరు గో బ్యాక్ నరేంద్ర మోడీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి భార్గవ్ అధ్యక్షతన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర ్బంగా రంగనాయుడు మాట్లాడుతూ జిల్లాలో అనేక సమస్యలు ఉన్నాయని అలాగే రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చే ప్రకటనలు చేయకుండా దేశ ప్రధాని నరేంద్రమోడీ కర్నూలు జిల్లాకు రావడం వామపక్షపార్టీలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. కేవలం రాజధానికి ముంతేడు మట్టి ఇచ్చి చేతులు దులుపుకున్న ప్రధాని రాష్ట్రానికి రావడానికి అర్హుడు కాదన్నారు. ఇప్పటికైనా రాయలసీమ వెనకబడిన ప్రాంతాలకు విభజన చట్టంలో ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజిని రా ష్ట్రానికి ప్రత్యేక హోదాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే పోలవరం, రాయలసీమ సస్యశ్యామలం చేసే సిద్దాపురం అలుగు ప్రాజెక్టును పూర్తిచేసేవిధంగా ప్రకటనలుచేయాలన్నారు. ఆం ధ్రుల హక్కు అయిన విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయమని చెప్పి నేడు అటువైపుగా వేగంగా అడుగులు పడడం ఏమిటని ప్రశ్నించారు. అలాగే కడన ఉక్కు కార్మగారం వంటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదన్నారు. వీటన్నింటిని చేయకుండా రూ.55 లక్షల కోట్లు జిఎస్టీ పేరుతో వసూలుచేసి రాబోయే వసూళ్ళల్లో కేవలం రూ.48 వేల కోట్ల రాయితీని కల్పించేందుకు బహిరంగ సభ నిర్వహించుకోవడం ఏమిటని ఆయన అన్నారు. కొండంత వసూలుచేసి గోరంతరాయితీకి ఇంత హంగామా అని ప్రశ్నించారు. వీటిని వ్యతిరేకిస్తు ఈనెల 14న మండల కేంద్రాల్లో సిపిఐ సిపిఎం సిపిఐ డెమో క్రటిక్ పార్టీల ఆధ్వర్యంలో గో బ్యాక్ నరేంద్రమోడీ అలాగే జిల్లా కేంద్రంలో 15న గో బ్యాక్ నరేంద్ర మోడీ కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని వాటికి ప్రజలు మద్దతు తెలియజేస్తు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయనతో పాటు రైతు సంఘం నాయకుడు పుల్లయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, ఏఐటియుసి నాయకకుడు తిరుమలేష్ తదితరులున్నారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన యువనేత



**మంత్రాలయం, అక్టోబరు 10, ప్రభాతవార్త;** కర్నూలులో శుక్రవారం జరిగిన వైఎస్సార్సీపీ ముఖ్య నేతల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు ఎస్.వి.మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదోని మాజీ ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డితో కలిసి వైఎస్సార్సీపీ నేత వై.ప్రదీప్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పురుషోత్తం రెడ్డి, మంత్రాలయం మండల ఇన్‌చార్జి సి.వి.విశ్వనాథ్‌రెడ్డి, బూదూరు లక్ష్మీనారాయణ రెడ్డితో కలిసి శాలువా కప్పి సన్మానించారు. రాష్ట్రస్థాయి పదవులు నియోజకవర్గంకు కేటాయించడంతో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల తరపున పురుషోత్తంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## సొంత నిధులతో రోడ్డుకు మర్మతులు చేయించిన కప్పట్రాళ్ల మల్లికార్జున

- కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు



**దేవనకొండ, అక్టోబరు 10, ప్రభాతవార్త;** ç మండలంలోని కప్పట్రాళ్ల మెయిన్ రోడ్డు అధిక వర్షాల వల్ల పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారింది. ఈ రోడ్డు మార్గంలో దాదాపు 3,500 జనాభా కలిగిన కప్పట్రాళ్ల గ్రామాల ప్రజలు, జిల్లెడబుడకల, మాదాపురం, ఓబులాపురం, శ్రీ కౌలుట్ల చెన్నకేశవస్వామి భక్తాదులు కూడా నిత్యం ప్రయాణిస్తుంటారు. రోడ్డు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో స్పందించిన టీడీపీ పార్టీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున తన సొంత నిధులతో జేసీబీ ద్వారా గుంతలు పూడ్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. ప్రజలు కప్పట్రాళ్ల మల్లికార్జునకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ నాయకులు పెద్ద కౌలుట్లయ్య, లక్ష్మన్న, లింగన్న, ఎర్రమల, తిప్పన్న, నల్లారెడ్డి, గిడ్డయ్య తదితరఉలులు పాల్గొన్నారు.

## మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు 13న పత్రాలు




**కర్నూలు, అక్టోబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి :** ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) కర్నూల్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ జనరల్ బాడీ సమావేశం లో సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ అధ్యక్షులు తిక్కన్న, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప, రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.ప్రణీత్,జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు ఏఐటియుసి కర్నూల్ నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్నటువంటి శానిటేషన్ సెక్యూరిటీ పేస్ట్ కంట్రోల్ కార్మికులకు కొత్తగా వచ్చినటువంటి ఏజెన్సీ కాంట్రాక్టర్లు జీవో నెంబర్ 138 ప్రకారం కనీస వేతనం 18600 సూపర్వైజర్లకు 21 వేల వేతనం అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ తో పాటు వారంతా సెలవులు ఆర్జిత సెలవులు జాతీయ పండగ సెలవులు అమలు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కొత్తగా వచ్చినటువంటి కాంట్రాక్టర్లు 50 సంవత్సరాలు నిండిన వారినంత ఉద్యోగాలు తొలగించాలని 8వ తరగతి చదివిన వారిని మాత్రమే పనిలో కొనసాగించాలని నిబంధనలు పెడుతూ కార్మికులకు కడుపు కొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలు ప్రకారం ఉద్యోగ వయోపరిమితి 58 ఉందని దానిని రాష్ట్ర ప్రభుత్వం 62 సంవత్సరాల కు పెంచిందని అధికారులకు తెలియదా అని వారు విమర్శించారు. డిగ్రీ అర్హత ఉంటేనే సూపర్వైజర్ల కొనసాగిస్తామని నిబంధన పెట్టడం ఎంతవరకు కరెక్ట్ అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నిబంధనలతో కార్మికులు కడుపు కొట్టకుండా పాత కార్మికులంతా కొనసాగించాలని కొత్తగా వచ్చేటువంటి కార్మికులకు ఈ నిబంధనలు వర్తింపజేయాలని వారు ఈ సందర్భంగా కాంట్రాక్టర్లకు సూచన చేశారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 13న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు వినతి పత్రాలు ఇవ్వాలని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపుని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీరాములు విక్రం జయమ్మ సెక్రటరీ యూనియన్ నాయకులు బాలు సురేష్ భాస్కరు సుంకన్న మధు పాల్గొన్నారు.

## పరోక్ష సేవలకు అవకాశం



**మహానంది, అక్టోబర్ 10, ప్రభాతవార్తః** కార్తీకమాసంలో పరోక్షంగా అభిషేకాలు నిర్వహించుకునేందుకు అవకాశం కలి ్పస్తున్నట్లు ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆలయ పరిధిలోని యాగశాల, విరాళాల సేకరణ కేంద్రం, సమాచార కేంద్రం వద్ద భక్తులు రూ.2 వేలు చెల్లించి రసీదు పొందాలని కోరారు. కార్తీకమాసం పూర్తి అయ్యేంతవరకు నిత్యం ఆలయంలో దాతల పేరున గోత్ర నామాల పేరున అభిషేకార్చనలు జరుగుతాయన్నారు. ఆయన వెంట సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య తదితరులున్నారు.

## రాష్ట్రస్థాయి ఉష్ పోటీలకు ఎంపికైన పగిడ్యాల జెడ్పీపాఠశాల విద్యార్థులు



**పగిడ్యాల, అక్టోబరు 10,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల జెడ్పీపాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఉష్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అండర్ -17, విభాగంలో డి.యస్వంత్, కె.గంగాధర్, కె.శ్రీనివాసులు, ఎం.హరిప్రసాద్, ఎస్.సోహెల్, ఎ.నిఖిలి ఎంపికయ్యారన్నారు. రాజమండ్రిలో ఈ నెల 11 నుండి 14వతేదీ వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి ఉష్ పోటీలలో పాల్గొనేందుకు 6 మంది విద్యార్థులు రాజమండ్రికి బయలుదేరుతున్న సందర్భంగా రాష్ట్రస్థాయి ఉష్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు, ఉపాధ్యాయులు పెరుమాల మోహన్ దాసు, షంషీర్‌ఖాన్, రఫి, అరుణకుమారి, కమలకుమారి, శశిరేఖభాయి, ఉల్పత్‌ఉన్నీషా, మణి, సుధాకర్, క్రీడాశ్రీ పీతాంబరరెడ్డి, అభినందించారు.

## డాక్టరు రామిరెడ్డి పార్కు నిర్వహణను దక్కించుకున్న షేక్‌సాహోబ్



**కోవెలకుంట్ల, అక్టోబరు 10,ప్రభాతవార్త :** మేజరు పంచాయితీ కోవెలకుంట్ల పట్టణంలో ఉన్న డాక్టరు రామిరెడ్డి పార్కు నిర్వహణ ను పట్టణానిక చెందిన షేక్ సాహెబ్ దిక్కుంచుకున్నట్లు ఈఓ ప్రకాశ్‌నాయుడు చెప్పారు. శుక్రవారము స్థానిక గ్రామ పంచాయితీలో ఈఓ ప్రకాశ్ నాయుడు అద్వర్యం లో డాక్టరురామిరెడ్డి పార్కు ఏడాది పాటు వాణిజ్యపరంగా నిర్వహించుకోవడానికి బహిరంగా వేలం నిర్వహించారు. దీనిని పట్టణానికి చెందిన షేక్ సాహెబ్ రూ 125000లకు దక్కించుకున్నారు.

## విద్యార్థినీలకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్

- ఎంపీపీ అనిత యాదవ్ - కస్తూర్బా కళాశాలలో బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమం



**మద్దికెర, అక్టోబరు 10, ప్రభాతవార్త;** విద్యార్థినీలకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ అని ఎంపీపీ అనిత యాదవ్ సూచించారు. మండలకేంద్రమైన మద్దికెరలోని కస్తూర్బా కళాశాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని శుక్రవారంనాడు నిర్వహించారు. ఆడ పిల్లలు తమను తాము ఎలా రక్షించుకోవాలి, ఎలా చదవాలి, విద్యా ఉద్యోగ అవకాశాల గురించి అవగాహన కల్పించారు. కిశోర బాలికలకు ఆరోగ్యం గురించి దానితోపాటు బాల్య వివాహాల గురించి, వాటి వల్ల జరిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థినీలకు వివరించారు. విద్యార్థినీలు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ అనిత యాదవ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ త్రివేణి, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## కోర్టు విదులను బహిస్కరించిన లాయర్లు



**కోవెలకుంట్ల, అక్టోబరు 10, ప్రభాతవార్త :** సుప్రింకోర్టు ప్రదాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై దాడికి నిరసనగా కోవెలకుంట్ల బార్ అసోషియేషన్ విదులను బహిస్కరించింది. శుక్రవారము కోర్టు అరంభము కాగనే బార్ అసోషియేషన్ అద్యక్షులు ఓబులేసుయ సార్థ్యంలో న్యాయవాదులు విదులను బహిస్కరించి కోర్టు బయట దర్నా చేపట్టారు. ఈ దర్నాలో సెక్రటరీ రమేష్, ఉపాద్యక్షులు దారాశేఖరు,. కోశాదికారి చంద్రుడు సీనియర్ న్యాయవాదులు జియల్‌నరసింహులు, మాదుసూదన రెడ్డి మల్లికార్జునరెడ్డి ప్రేమనాదు, వాసగిరి సాయికృష్ణమూర్తిబాలమురలీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలో పౌరహక్కుల నేత కరింభాష , సిపియం సుదాకరు సార్థ్యంలో దర్నా కార్యక్రమం చేపట్టారు

## ఘనంగా ప్రారంభమైన మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు




**జూపాడుబంగ్లా, అక్టోబరు 10, ప్రభాతవార్త :** మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు జూపాడుబంగ్లా మండలం కనకయ్య కొట్టాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రీడలను ఎంఈవో చిన్న మద్దిలేటి, శ్రీనువాసులు మరియు హెడ్‌మాస్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కార్యక్రమాన్ని మండల ఎస్‌జిఎఫ్ కో-ఆర్డినేటర్ స్వామన్న నేతృత్వంలో వ్యాయామోపాధ్యాయులు శివన్న, రాజారావు,బాస్కర్‌రెడ్డి, రాగన్న సహాకారంతో సమర్థవంతంగా నిర్వహించారు. క్రీడాకారులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు డివిజన్ స్థాయి పోటీలలో పాల్గొంటారని మండల కో ఆర్డినేటర్ స్వామన్న తెలిపారు.

## ప్రజాసేవలో చంద్రన్న 15 ఏళ్ల మైలురాయి..



**హొళగుంద, అక్టోబరు10, ప్రభాతవార్త;** రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి, సాంకేతికత, పారదర్శక పరిపాలనకు ప్రతీకగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేటితో మొత్తం 15 సంవత్సరాలు సీఎంగా పూర్తి చేసుకున్నారని టీడీపీ నాయకులు, ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ పంపాపతి, టీడీపీ సీనియర్ నాయకులు దొడ్డ వెంకటేష్, మాజీ జెడ్పీటీసీ రాంభీంనాయుడు,మాజీ వైస్ ఎంపీపీ ఎర్రిస్వామి తెలిపారు. శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీడీపీ పార్టీ నేతృత్వంలో ప్రజాసేవకు అంకితభావంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న సీఎం చంద్రబాబునాయుడు నాయత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వం ఆంధ్రప్రదేశ్ ప్రగతికి పునాది అని, రాజధాని నిర్మాణం నుంచి సమాఆచర సాంకేతిక రంగ అభివృద్ధి వరకు, ప్రతి రంగంలోనూ దూరదృష్టి, క్రమశిక్షణతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లిన నాయకుడిగా చంద్రబాబు ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. టీడీపీ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలందరూ ఈ సందర్భాన్ని గర్వకారణంగా భావిస్తూ సీఎంకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు తిప్పన్న, సన్న్యయ్యస్వామి, టీడీపీ యువ నాయకులు మంజునాథగౌడ్, ఆంజనేయులు, జాకీర్ పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి రూ.5 లక్షల అందజేసిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ



**బేతంచెర్ల, అక్టోబరు 10, ప్రభాతవార్తః** మండల పరిధిలోని వెంకటగిరి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఈజిఎస్ ఫీల్ ్డ అసిస్టెంట్ యల్లా స్వామి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ రూ.5 లక్షల ప్రభుత్వ ఆర్థికసాయ చెక్కును శుక్రవారం అందజేశారు. ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్ ఇతర నాయకులతో కలిసి యల్లా స్వామి కుటుంబాని ్న మాజీ ఎమె ్మల్యే పరామర్శించారు. యల్లా స్వామి అకస్మిక మరణం బాధకరమని కుటుంబానికి అన్నిరకాలుగా అండగా ఉంటామని ఎలాంటి అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. వారితో పాటు మండల కన్ ్వనర్ యల్లా నాగయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి క్రీడా పోటీలకు నోవి విద్యార్థుల ఎంపిక



**తుగ్గలి, అక్టోబరు 10, ప్రభాతవార్త :** డివిజన్ స్థాయి క్రీడా పోటీలకు తుగ్గలిలోని నోవి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ చదువుతన్న విద్యార్థులు శివకేశవ్, రామ్‌చరణ్, మల్లికార్జున ఎంపిక అయినట్లు హెచ్ఎం తిప్పయ్య తెలిపారు. ఈ సంధర్భంగా హెచ్ఎం తిప్పయ్య మాట్లాడుతు రామలింగయ్యపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో నిర్వహించిన మండల సాయి అండర్-14 విభాగంలో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరిచి డివిజన్ స్థాయి క్రీడలకు ఎంపిక కావడం చాల సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులలో చిన్ననాటి నుండే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పిఈటి ఇమ్రాన్‌బాషను హెచ్ఎం అభినంధించారు.

## ఇద్దరు విద్యార్థులను చితకబాధిన లెక్కల మాస్టర్

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం తల్లిదండ్రులు



**పత్తికొండ, అక్టోబరు 10,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న యశ్వంత్, వంశీ అనే ఇద్దరు విద్యార్థులను లెక్కల మాస్టర్ సురేష్‌కుమార్ కోపంతో వారిని బెత్తంతో చితకబాదడంతో చిన్నారుల వీపు కందిపోయి వాతలు పడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న వారి తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్ళి ఉపాధ్యాయునితో వాదనకు దిగి అతనిపై చర్య తీసుకోవాలని కోరారు. లెక్కల మాస్టర్ గురించి విద్యార్థులను అడిగితే అతను ఒక సైకో అని ఎప్పుడు కొడతాడని వారు తెలిపారు. తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయురాలుకు ఫిర్యాదు చేయగా అతని మానసిక పరిస్థితి సరిగాలేదని గతంలో కూడా ఇలాంటి సంఘటన జరిగిందని ఆమె తెలిపారు. సందట్లో సడేమియా అన్నట్లు లెక్కల మాస్టర్ సెలవు చీటి కూడా పెట్టకుండా ఉడాయించాడని తెలిసింది. దీనిపై విద్యార్థి సంఘాలు మాట్లాడుతు లెక్కల మాస్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.

## చీఫ్ జస్టిస్ గవాయి పై దాడిచేసిన వారిని శిక్షించాలి




**నందికొట్కూరు, అక్టోబరు 10, ప్రభాతవార్త :** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేసిన రాకేష్ కిషోర్ ని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వర్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు భారతదేశ అత్యున్నత న్యాయమూర్తి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ పై ఈ నెల ఆరవ తేదీన న్యాయవాదుల సమక్షంలో దాడి చేయడం విచారకరమన్నారు. భారతదేశంలో హిందూ, ముస్లీం, క్రిస్టియన్, బౌద్ధ జైన్ మతం అనేక మతాలు వేలాది కులాలు కలిగిన భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగి భారత రాజ్యాంగం రచించడం జరిగిందని, నేడు బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాతార్ఎస్ఎస్ బిజెపి చెందిన మతోన్మాదులు రెచ్చిపోతున్నారని అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు టి.గోపాలకృష్ణ, పి.పక్కీర్‌సాహెబ్, సి.నాగన్న, దూదేకుల బాబు పాల్గొగన్నారు.

## పాడి, పశువుల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం

- డాక్టర్ భాస్కర్ - ఉచిత వైద్యశిబిరానికి వివేష స్పందన



**పాములపాడు, అక్టోబర్ 10, ప్రభాతవార్తః** పాడిపశువుల ఆరోగ్యసంరక్షణ, మెరుగైన పాల ఉత్పత్తి, పాడిని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పశువైద్యాధికారి భాస్కర్ అన్నారు. శుక్రవారం రాష్ట్రీయ గోకుల్‌మిషన్ పథకంలో భాగంగా తుమ్మలూరు గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రైతుల నుండి విశేష స్పందన వచ్చింది. సుమారు 50 మంది రైతులకు చెందిన 9 అవులు, 47 గేదెలకు పరీక్షలు చేశారు. 70 దూడలకు నట్టణ నివారణ మందులను తాపించారు. 37 పశువులకు సాధారణ కేసుల చికిత్స అందించారు. ఈసందర ్బంగా డా. భాస్కర్ రైతులకు సూచనాలు చేశారు. పశువులకు వచ్చే వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పశువైద్యాధికారుల దృష్టికి తెచ్చి చికిత్స చేయించుకోవాలన్నారు. పైదూడలు మాత్రమే పొందేందుకు ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి గురువారం కోళ్ళకు కొక్కెర తెగుళ్ళ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. జునోటిక్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ వరప్రసాద్‌రావు, టిడిపి నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, డాక్టర్లు శంకర్, సాయిలీలా, ఆశోక్, వెటర్నరీ అసిస్టెంట్‌లు శ్వేతా, ఏహెచ్ఎలు కవిత, తిరుమలేష్, ప్రసన్న, చాందిని, శ్వేతా, పూజితలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**గూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త ః** గూడూరు మండలంలో శనివారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ ్నం రెండు గంటలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని గూడూరు ట్రాన్స్ ఎడిఏ శ్రీనివాస్ నాయక్ పత్రిక ప్రకటనలో విడుదల చేశారు. ఎప్పటిల్లాగా ప్రతి నెల రెండవ శనివారం రోజున తరుచూ ఏర్పడుతున్న కరెంట్ సమస్యలకు యుద్ధప్రాతిపదికనగా పనులు చేయడం తెలిసిందే. ఇందులో భాగమే 11వ తేది ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యత్ సరఫరాన్ని నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. కాగా రైతులకు మాత్రం అందించే విద్యుత్ సరఫరాకు ఎల్లాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరుతున్నారు.

## గ్యాస్ లీక్ ప్రమాద బాధితుడు కోలుకోలేక మృతి

- కుటుంబ పెద్ద బండ నాగరాజు కోలుకోలేక మృత్యువాత.. భార్య,పిల్లల పరిస్థితి విషమం..



**వెల్దుర్తి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామంలో అక్టోబర్6న ఆదివారం అర్ధరాత్రి గ్యాస్ లీకైన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి కాలిన గాయాలు అయిన సంఘటన తెలిసిందే.వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న బండ నాగరాజు, భార్య సువర్ణ,9 సంవత్సరాల అనిల్,3 సంవత్సరాల చరణ్‌లు తమ ఇంట్లో గ్యాస్ సిలిండర్ నుంచి గ్యాస్ లీకైన ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.వీరిలో కుటుంబపెద్ద అయిన బండ నాగరాజు(40) చికిత్స పొందుతూ కోలుకోలేక శుక్రవారం మృతి చెందాడు. అతని భార్య 5 నెలల గర్భిణీ సువర్ణ,పిల్లల పరిస్థితి సైతం ఆందోళనకరంగా ఉందని తమకు వైద్యులు చెప్పారని కుటుంబసభ్యులు తెలిపారు.దీంతో ఎస్.బోయినపల్లి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.గ్రామపెద్దలు ,సొసైటీ మాజీ అధ్యక్షులు నర్సింగ్ కాంతారెడ్డి మృతుని కుటుంబసభ్యులకు తమ సంతాపం తెలియజేశారు.ఇటీవలె గ్రామపెద్దలు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పి భరోసా కల్పించారు.ఇంతలోనే అతను చనిపోవడంతో గ్రామపెద్దలు కాంతారెడ్డి చలించిపోయారు.ఆ కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు.

## సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

- ఎంపీడీఓ వరలక్ష్మి



**హాలహర్వి, అక్టోబరు 10, ప్రభాతవార్త ;** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ వరలక్ష్మి సర్పంచులకు, ఎంపీటీసీలకు సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలతో దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తుందన్నారు. సూపర్ జీఎస్టీతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. టూత్ పేస్ట్ నుంచి ఎలక్ట్రానిక్ వస్తువులు, రైతులు ఉపయోగించే సాగు పరికరాలు, తదితర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని తెలిపారు. ప్రతిఒక్కరూ సూపర్ జీఎస్టీపై అవగాహన పెంచుకుని లబ్ధి పొందాలని కోరారు. ఈఓపీఆర్‌డీ నాగరాజు, ఎంపీపీ నెట్టికంటమ్మ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వం.. ప్రజలకు భరోసా..

: రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ : దేవనకొండలో సభ్యత్వ కార్డులు పంపిణీ

**దేవనకొండ, అక్టోబరు 10, ప్రభాతవార్త ;** టీడీపీ సభ్యత్వం పొందిన ప్రజలకు పార్టీ భరోసా కల్పిస్తుందని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకుల సమన్వయంతో పార్టీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తూ ముందుకెళ్తుందన్నారు. టీడీపీ సభ్యత్వం పొందిన వారు ఏదైనా ప్రమాదానికి గురైతే వారి కుటుంబానికి అండగా నిలుస్తుందన్నారు. ప్రతిఒక్కరూ టీడీపీ సభ్యత్వం పొందాలని సూచించారు. మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, రామారావునాయుడు, మల్లికార్జునగౌడ్, గిడ్డయ్యగౌడ్, రాజశేఖర్‌గౌడ్, రాజగోపాల్‌గౌడ్, మల్లేపల్లి రంగడు, కాకర్ల శాంతకుమార్, సర్పంచులు భాస్కర్, నాగరాజుగౌడ్, ఆకుల వీరేష్, రాజాసాహెబ్, టీఎన్ఎస్ఎఫ్ పెద్దయ్య, కుక్కల తిమ్మయ్య, బాలరంగడు, తెర్నేకల్ చిన్న వెంకప్ప, బాటమీద రాజు, కౌలుట్ల, తిమ్మప్ప, బాలకృష్ణ, కుమార్, రాముడు, బంటుపల్లి ఉమేష్, మండలంలోని క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలి

**తుగ్గలి, అక్టోబరు 10, ప్రభాతవార్త :**



విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో సైతం రాణించాలని హెచ్.ఎం.ఖాజాబేగ్, డివిజనల్ స్పోర్ ్ట్స కో-ఆర్డినేటర్ చందు నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రామ లింగయ్యపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను ప్రారంభించడానికి ముఖ్య అతితులుగా పాఠశాల స్థలదాత, జడ్పీ మాజీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నబీరసూల్ పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు చదువుతో పాటు ఆటలు కూడా విద్యలో భాగమేనని మంచి క్రీడలకు మంచి భవిషత్తు ఉంటుందని తెలిపారు. యువత మొబైల్ పోన్లకు బానిసలై ఫబ్జి,ఫ్రీ5 లాంటి ఆన్‌లైన్ గేములకు అలవాటు పడి చదువుకు, క్రీడలకు దూరమై తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి క్రీడారంగంలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ వేణుగోపాల్,నియోజకవర్గ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ పాండురంగరాజు, వ్యాయమోపాధ్యాయులు రంగస్వామి, బాస్కర్‌నాయక్, కరిదప్ప నాయక్, ఎస్పీ రంగస్వామి, జయలక్ష్మి, సులోచనలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మద్దికెరలో సాఫీగా సాగిన సర్వసభ్య సమావేశం

**మద్దికెర, అక్టోబరు 10, ప్రభాతవార్త ;**



మండలకేంద్రమైన మద్దికెరలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అనితయాదవ్ అధ్యక్షతన శుక్రవారంనాడు సాఫీగా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు వారి యొక్క ప్రగతి నివేదికను ప్రజాప్రతినిధులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కొండయ్య మాట్లాడుతూ అస్పిరేషన్ బ్లాక్ లెవల్‌లో వైద్యం, వ్యవసాయం, శిశు సంక్షేమ శాఖతో పాటు వివిధ శాఖల కృషి వల్ల గోల్డ్ మెడల్ రావడం జరిగిందన్నారు. వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న.. కూటమి ప్రభుత్వం



**నంద్యాల, అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల పట్టణం ఆర్కే ఫంక్షన్ హాల్ నందు జిల్లా వైఎస్ఆర్సిపి కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు..పాల్గొన్న వైఎస్ఆర్సిపి రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు, మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారు, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి గారు, చల్లా మధుసూదన్ రెడ్డి గారు,లీలిది ఇసాక్ భాషా గారు,నంద్యాల జిల్లా పరిశీలకురాలు కల్పలతా రెడ్డి గారు, నంద్యాల మాజీ పార్లమెంటు సభ్యులు పోచ బ్రహ్మానంద రెడ్డి గారు,కర్నూలు జిల్లా పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి గారు, శ్రీశైలం,నంద్యాల, ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి గారు, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గారు, గంగుల బిజేంద్రనాద్ రెడ్డి గారు, వైయస్సార్ పార్టీ రాష్ట్ర ఈడబ్ల్యుసి సభ్యులు చల్లా విగ్నేశ్వర రెడ్డి గారు, బనగానపల్లె నియోజకవర్గ పరిశీలకులు భూమ కిషోర్ కుమార్ రెడ్డి గారు, జిల్లా వైయస్సార్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి ,వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు గుండం సూర్యప్రకాశ్ రెడ్డి అంబటి రవికుమార్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్తలు, జిల్లా వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు..కోటి సంతకాల సేకరణ పోస్టర్ ను విడుదల చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు , నంద్యాల జిల్లా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు..పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని..పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతోనే 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలకు శ్రీకారం చుట్టిన ఘనత నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిది రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేపట్టనున్న వైయస్సార్ పార్టీ పేదలకు నాణ్యమైన వైద్యాన్ని పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలనే లక్ష్యంతో ప్రైవేటీకరణ చేయడానికి సన్నాహాలు చేస్తున్న నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కూటమి ప్రభుత్వానికి నిరసనగా 175 నియోజకవర్గాల్లో 45 రోజులపాటు గ్రామస్థాయి వరకు ప్రజా ఉద్యమం చేపట్టనున్న వైయస్సార్ పార్టీ రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్తాం అక్టోబర్ 28వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో అధికారులకు వినతి పత్రాలు అందించిన వైఎస్ఆర్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజా ఉద్యమాలు చేపడతాం నకిలీ మద్యం ద్వారా కోట్లు గడించిన తెలుగుదేశం పార్టీ బడాబాబులు నకిలీ మద్యానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపడతాం.. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు వైఎస్ఆర్ పార్టీని బలోపేతం చేస్తాం

# 16 నెలల పాలనలో అవినీతి, అక్రమాలు తప్ప.. అభివృద్ధి లేదు



**కర్నూలు అర్బన్ అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కర్నూలు జిల్లా విస్తృతస్థాయి సంస్థాగత సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డిఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ కమిటీ స్థాయి నుంచి వైఎస్సార్సీపీ బలోపేతం దిశగా వైఎస్సార్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారనీ 2029 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ మళ్లీ అధికారంలోకి రావాలంటే కార్యకర్తలే ప్రధాన భూమిక పోషించాలని, ఈసారి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక కార్యకర్తల ద్వారానే పాలన కొనసాగుతుందని భరోసా ఇచ్చారు.చంద్రబాబు 16 నెలల పాలనలో అవినీతి, అక్రమాలు, అక్రమకేసులు తప్ప మరొకటి లేదు. ప్రజావ్యతిరేక నిర్ణయాలతో పరిపాలన సాగుతోంది. ఇప్పుడు పతనం అంచులో టీడీపీ ప్రభు త్వం కొనసాగుతోందనీ అన్నారు. కల్తీమద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ, మహిళలపై అఘాయిత్యాలు లాంటి సంఘటనలతో సీఎం సిగ్గుతో తలదించుకో వాలని ధ్వజమెత్తారు.ప్రజా వైద్యం ప్రజల హక్కు అన్న విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు మరిచిపోయినట్లు ఉన్నారు. అందుకే మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ, తన బినామీలకు, తన మనుషులకు కట్టబెడుతున్నారు అని కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఎమ్మెల్యే లు, మాజీ ఎమ్మెల్యేలు వైసిపి జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంద్యాలవిజయాపాలడైరీపై విజిలెన్సుఅదికారులు దాడి



**నంద్యాల, అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి :**

నంద్యాల విజయాపాలడైరీపై విజిలెన్సు అదికారులు శుక్రవారము దాడులు నిర్వహించినట్లు సమాచారము. ముఖ్యంగా విజయాడైరీలో జరుగుతున్న అవకతవకలను బయటకు తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది,డైరీలో జరిగిన ఒక్కొక్క అవినీతి పైన విజిలెన్సు అదికారులు దాడులు మొదలు పెట్టారు. ముఖ్యగంగ డైరీలో నెయ్యిపై నాలుగు సంవత్సరాల నుండి గవర్నమెంటుకు చెల్లించాల్సిన టాక్స్ పైనే లోతుగా విచారణ చేస్తున్నారని సమాచారము. అలాగే అడిట్‌పై కూడా విచారణ జరుపుతున్నట్లు సమాచారము.విచారణ పూర్తి అయితే అక్కడ జరుతున్న అవినీతి ఒక్కొక్కటి బయటపెట్టనున్నారు. గతంలో ఇటీవల అళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ అక్కడ అవినీతి జరుగుతుందని పలుమార్లు ప్రభుత్వంనకు పిర్యాదుచేశారు. ఎట్టకేలము అమె చేసి పిర్యాదు చలనము రావడముతో విజయా డైరీ చిటా ఒక్కొక్కటి బయటకు రానునట్లు తెలుస్తోంది.

# ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టుగా.. నియమించబడిన సందర్భంగా..



**కర్నూలు, అక్టోబర్ 10:ప్రభాతవార్త:**

కర్నూల్ నగర శాలివాహన సంఘం నాయకులు, మరియు కార్యకర్తలు, ఈరోజు నాకు జరిపిన సన్మానానికి ధన్యవాదాలు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన, తెలుగుదేశం పార్టీ శాలివాహన సాధికారిక కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసింహాబాబు గారికి, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు, కుమ్మరి రామకృష్ణ గారికి, మరియు శాలివాహన సంఘం కర్నూలు నగర అధ్యక్షులు, కుమ్మరి లింగన్న గారికి, మరియు కర్నూల్ నగర శాలివాహన సంఘం కార్యదర్శి కుమ్మరి శ్రీనివాసులు గారికి, మరియు శాలివాహన సంఘం నాయకులు రామచంద్రుడు గారికి, మరియు శాలివాన సంఘం కార్యకర్తలు, అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

# క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంఈఓ-2

**– క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయి : ఎంఈఓ-2 రాజేంద్రప్రసాద్**



**గడివేముల, అక్టోబరు10, ప్రభాతవార్త;**

2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో క్రీడా పోటీలను ఎంఈఓ-2 రాజేంద్రప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 మాట్లాడుతూ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, యోగా, అథ్లెటిక్స్ విభాగంలో క్రీడలు జరిగాయన్నారు. విద్యార్థులకు క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమన్నారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. క్రీడల్లో పాల్గొని విద్యార్థులు సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలను.. ప్రైవేటీకరణ చేయడం సిగ్గుచేటు

**ఆదోని సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**

ప్రభుత్వ వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థుల ఆశలను కూటమి ప్రభుత్వం చిద్రం చేస్తుందని మెడికల్ సాధన కమిటీ కన్వీనర్ శ్రీనివాసులు విమర్శించారు సందర్భంగా ఆదోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించాలి మెడికల్ కళాశాల సాధన కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు టర్నింగ్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ఎత్తున ప్రదర్శన అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ధర్నా ఈ సందర్భంగా మెడికల్ కళాశాల సాధన కమిటీ గౌరవ అధ్యక్షులు దేశెట్టి ప్రకాష్, శబరి భాష, కో కన్వీనర్ దస్తగిరి, అఖండ, సోమశేఖర్,తిరుమలేష్, బాలు, రమేష్, శ్రీనాథ్, వెంకటేష్లు, మాట్లాడుతూ ఆదోని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు ప్రైవేటీకరణ చేయడం దుర్మా ర్గమని ఆవేదన వ్యక్తం చేశారు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా భవిష్యత్తులో అందరూ కలిసికట్టుగా పోరాటం చేస్తామని తెలిపారు



ప్రభుత్వం గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్న ఉద్దేశంతో ఆదోని ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కళాశాల పనులను నిలిపివేసి పీపీపీ(పబ్లిక్ ప్రైవేటు పార్ట్నర్షిప్ ) పద్ధతిలో కొనసాగించడానికి క్యాబినెట్ తీర్మానం చేయడం అన్యాయమన్నారు. ప్రైవేటీకరణతో పేదలకు వైద్యం అందే పరిస్థితి ఉండదని ప్రభుత్వమే వైద్య కళాశాలలను నడపాలని డిమాండ్ చేశారు. పీపీపీ విదానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన సెల్ఫైనాన్స్ పద్ధతిపైన తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో రద్దు చేస్తామని ప్రకటించారు కానీ ఇచ్చిన హామీపైన ఎందుకు నోరు మెదపడం లేదని వాపోయారు. అధికారంలోకి రాకముందు ఒక మాట వాచ్చాక వాటి ఊసెత్తకపోవడం కూటమి ప్రభుత్వపు వైఖరిగా ఉందన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం వైద్య విద్య ప్రయివేటీకరణ ఆలోచనలను వెనక్కి తీసుకోవాలని, ఎన్ఎంసికి రాసిన లేఖను వెనక్కి తీసుకోవాలని, సెల్ఫ్ఫైనాన్స్ విధానాన్ని రద్ద చేస్తామని ఇచ్చిన హామీని అమలు పరచాలని కోరారు. మెడికల్ కళాశాల భవనాల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి, ఉచిత వైద్య విద్యను అందించాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన బాట పడతామని హెచ్చరించారు నాయకులు సంజయ్, ఉమాకాంత్ శశి,అరుణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుడి పై.. విద్యార్థి తండ్రి దాడి

**గోనెగండ్ల, అక్టోబరు,10,ప్రభాతవార్త**

తన కుమారుడిని పాఠశాలకు రమ్మని తోటి పాఠశాల పిల్లలకు ఇంటికి పంపినందుకు అగ్రహంకు లోనై నా కుమారుడినే పాఠశాలకు రమ్మని పిల్లలను పంపుతావా అంటు కర్రతో ఉపాధ్యాయుడిపై దాడి చేసి గాయపరచిన సంఘటన గోనెగండ్ల మండల పరిధిలోని గాజులదిన్నె గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.స్థానిక పోలీసులు,విద్యాశాఖ అధికారులు, బాధిత ఉపాధ్యాయుడు బసవరాజు అందించిన సమాచారం మేరకు కర్నూలుకు చెందిన బసవరాజు గత ఎనిమిదేళ్లుగా గాజులదిన్నె ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు.చాలా కాలంగా పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేయ డంతో కాలనీలోని విద్యార్థుల తల్లిదండ్రులతో బాగా పరిచయం ఏర్పడింది.అయితే అదే కాలనీ చెందిన మీసాల రంగస్వామి కుమారుడు హర్షవర్ధన్ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడు.హర్షవర్ధన్ చిన్న తనం నుంచి మానసిక వికలాంగుడు.దీంతో ఉపాధ్యాయుడు బసవరాజు హర్షవర్ధన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తన దగ్గరనే కూర్చోబెట్టుకొని విద్యాభోధన చేసేవాడు.గత కొన్ని రోజులుగా హర్షవర్ధన్ పాఠశాలకు రావడం లేదు.దీన్ని గమనించిన బసవరాజు పాఠశాల పిల్లలను హర్షవర్ధన్ ఇంటికి పంపి విద్యార్థిని పిలుచుకురమ్మన్నాడు.పిల్లలు హర్షవర్ధన్ ఇంటివెళ్లి పిలిచారు.తన కుమారుడు పాఠశాలకు రాడు అని తండ్రి మీసాల రంగస్వామి పిల్లలకు చెప్పి పంపాడు.తన కుమారుడు పాఠశాలకు వెళ్లక పోతే తన ఇంటికి పాఠశాల పిల్లలను పంపుతాడా అని అ గ్రహంతో ఊగిపోయాడు.శుక్రవారం విధి నిర్వ హణలో బాగంగా ఉదయం పాఠశాలకు గ్రామస్థులకు చెందిన ద్విచక్రవాహనం పై ఎస్సీ కాలనీలో వస్తుండగా మీసాల రంగస్వామి చేతి కర్రతో బసవరాజుపై దాడి చేసి తలకు,ముక్కుకు,చేతికి రక్తగాయాలు అయ్యేవిధంగా దాడి చేశాడు. సంఘ టనను గమనించిన కాలనీ వాసులు ఉపాధ్యాయుడి పై దాడిని అడ్డుకున్నారు.రక్త స్రావం అవుతున్న ఉపాధ్యాయుడిని తోటి ఉపాధ్యాయుడు కాలనీ వారు విద్యాశాఖ అధికారులు చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఉపాధ్యాయ సంఘం,ఎంఈవో రామాంజినేయులు,నీలకంత పోలీసులు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.సీఐ విజయభాస్కర్ విచారణ చేసి మీసాల రంగస్వామిపై దాడి కేసు నమోదు చేశారు.

**-బదిలీ అయిన చివరి రోజు దాడిః** గాజులుదిన్నె ప్రాథమిక పాఠశాలలో ఎనిమిదేళ్లుగా ఉపాధ్యాయుడిగా పనిచేయడం విద్యార్థులకు మంచి భోధన అందించ



డంతో గతనెల సెప్టెంబరు 5ఉపాధ్యాదినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి సన్మానించింది.గాజులదిన్నె లో ఎనిమిదేళ్లుగా పనిచేయడంతో లాంగ్ స్టాండింగ్ కింద గాజులదిన్నె నుంచి కోడుమూరుకు బదిలి అయ్యాడు.గాజులదిన్నెలో శుక్రవారం ఆఖరి రోజు విధులు నిర్వహించి సోమవారం కోడుమూరు పాఠశాలలో జాయిన్ కావాల్సి ఉంది. కాగా చివరి రోజు విధులు నిర్వహించి వెలుతున్న రోజు ఇలాంటి సంఘటన జరగడం విచారకరం అని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆవేధన వ్యక్తం చేశారు.

# గో బ్యాక్.. నరేంద్ర మోడీ



**: సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ?**
**: కడప స్టీల్ ప్లాంట్ ఎప్పుడు ఏర్పాటు చేస్తారు ?**

**కర్నూలు అక్టోబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి :**

ఈనెల 16వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ జిల్లా పర్యటన నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన జరిగే నిరసన ర్యాలీకి విద్యార్థి యువజన సంఘాలు సంపూర్ణ మద్దతు సిఆర్ భవన్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సోమన్న, సాయికుమార్, ఏఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి మహేంద్ర, ఏఐడీఎస్ఓ నాయకులు మల్లికార్జున ఏఐవైఎఫ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులు అబ్దుల్లా పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అధికారం చేపట్టి 11 సంవత్సరాలు పూర్తి అయిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందాడని ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ హామీని అమలు చేయకుండా వెనుకబడిన రాయలసీమ జిల్లాలలో కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా 11 సంవత్సరాలుగా విద్యార్థులను యువకులను నిర్లక్ష్యం చేస్తూ ఏ ముఖంతో కర్నూలు కి వస్తున్నారని వారు విమర్శించారు ఆంధ్రప్రదేశ్ కు అనేక పర్యాయాలు వచ్చిన నరేంద్ర మోడీ అమరావతి నిర్మాణానికి ఒక చెమ్చు నీళ్లు, డబల్ ఇంజన్ సర్కార్ అధికారం చేపట్టిన తర్వాత విశాఖలో జరిగిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఒక చాక్లెట్ ఇచ్చి చేతులు దులుపుకున్నాడు తప్ప రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల గురించి యువకుల గురించి ఏమాత్రం మాట్లాడకపోయినా కూటమి నాయకులు ప్రధాని అడగాలంటేనే భయపడిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు 2019 ఎన్నికలకు ముందు జిఎస్టి వల్ల రాష్ట్రానికి ప్రతి సంవత్సరం 8000 కోట్లు నష్టం జరుగుతుందని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు జీఎస్టీ 2.0 ఉత్సవాలలో ఏ విధంగా పాల్గొంటారని వారు ప్రశ్నించారు కర్నూల్ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ రావలసిన ప్రత్యేక హోదా కడప స్టీల్ ప్లాంట్ స్థాపన, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ నరేంద్ర మోడీని గట్టిగా అడగాలని వారి డిమాండ్ చేశారు రాష్ట్రంలో ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీలు రాష్ట్ర ప్రయోజనాల కన్నా ప్రజల బాగోగుల కన్నా వారి అధికారమే పరమావధిగా పని చేస్తున్నారని అలాంటి తరుణంలో రాష్ట్ర ప్రజల హక్కుల కోసం వామపక్ష పార్టీలు మోడీ గో బ్యాక్ నినాదంతో అక్టోబర్ 15న కర్నూలు నగరంలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఈ నిరసనకు విద్యార్థి యువజన సంఘాలుగా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని ఈ నిరసనకు కర్నూలు జిల్లాలో అధిక సంఖ్యలో విద్యార్థులు యువకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆలీ, మునిస్వామి, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు, నగరనాయకుల శివ, పిడిఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు

# సీఐను మర్యాదపూర్వకంగా కలసిన బిజెపి నాయకులు



**ఎమ్మిగనూరు. అక్టోబర్10 ప్రభాతవార్త:**

ఎమ్మిగనూరు గ్రామీణ సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా భాద్యతలు తీసుకున్న చిరంజీవిను శుక్రవారం మర్యాదపూర్వకంగా దేశాయ్ నెట్వర్క్ అధినేత బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ కలిశారు. ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ ముందుగా సీఐ చిరంజీవికీ శాలువా వేసి పుష్ప గుచ్ఛనిచారు. ఈసందర్భంగా గురురాజ్ మాట్లడుతూ ముక్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు మరియు సామాన్య ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి నాయకుడుని పరామర్శ. నందవరం మండలం మిట్టసోమపురం గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు రామలింగడు అనార్యోగ్యతో ఎమ్మిగ నూరు ప్రవేట్ వేద్యాశాలలో చికిత్స చేయిచుకుంటున్న రామలింగాడును పరామర్శించిన దేశాయ్ నెట్వర్క్ అదినేత బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్. కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుచున్న రామలింగడు ఆరోగ్యపరిస్తిని వైద్యుల ద్వారా తెలుసుకుని అలాగే తొందరగా కోలుకొవలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు రామన్న గౌడు, నందవరం మండల బిజెపి నాయకులు కె శివ, దానియల్ నందవరం మండల సోషల్ మీడియా కన్వినర్ దండు వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు "కపాస్ కిసాన్ యాప్" లో పేరు నమోదు చేసుకోవాలి

**కర్నూలు అర్బన్ అక్టోబర్ 10,ప్రభాతవార్త**

202526 సంవత్సరమునకు గాను కేంద్ర ప్రభుత్వం రైతుల నుండి సి.సి.ఐ. ద్వారా ప్రత్తి కొనుగోలు చేయుటకు కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రతి కొనుగోలుకై ఆయా శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నోటిఫైడ్ చేసిన జిన్నింగ్ మిల్లుల నందు సిసిఐ వారు ప్రత్తి కొనుగోలు చేస్తారు. కనీస మద్దతు ధర రూ.8060/ నాణ్యతను బట్టి ప్రతి క్వింటాలుకు లభించుననీ తెలిపారు.ప్రత్తి నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉండాలని పింజ పొడవు 29.50 మి.మీ నుండి 30.50 మి.మీ వరకు,పొడవురకం మైక్రో నైర్ విలు వ3.50 నుండి 4.30 వరకు, రకం. బన్ని / బ్రహ్మి సి ఐ వారికి ప్రత్తి అమ్మదలచిన రైతులు రైతు ఆధార్ కార్డ్ జిరాక్స్, పట్టాదారు పాస్ పుస్తకము జిరాక్స్, రైతు బ్యాంకు పాస్ పుస్తకము 1వ 2వ పేజిల జిరాక్స్ లను, రేషన్ కార్డ్ జిరాక్స్ తప్పకుండా తీసుకురావాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం సీ.సీ.ఐ. వారు పత్తి పంటను సీఎం ఆప్ ద్వారా కొనుగోలు చేస్తారు.కావున ఇప్పటికే ఈ పంట (ఈకార్ప్) నందు నమోదు చేసుకున్న రైతులు తమ దగ్గరలోని రైతు సేవ కేంద్రములకు జిరాక్స్ కాపీలను తీసుకువెళ్లి తమ పేరు నమోదు. చేసుకొనగలరు. మరియు రైతు పత్తిని సి.సి.ఐ.కి కేంద్రానికి తీసుకురావటానికి ముందు రైతు "కపాస్ కిసాన్ యాప్" గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆపిల్ ఐఓఎస్ గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆపిల్ ఐఓఎస్ లో అందుబాటులో ఉంది) లో స్లాట్ బుక్ చేసుకొనవలెను. రైతులు సంప్రదించవలసిన మార్కెట్ యార్డు కార్యదర్శుల మొబైలు నెంబర్లు ఆదోని9182361164, ఎమ్మిగనూరు9182361166, మంత్రాల యం 8328682823, కోడుమూరు-9705556596. కర్నూలు జిల్లా నందు ప్రత్తి కొనుగోలు కేంద్రాలు త్వరలో ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకొనవలసిందిగా జాయింట్ కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారనీ ఏ.నారాయణ మూర్తి కర్నూలు జిల్లా వ్యవసాయ వాణిజ్య మార్కెటింగ్ అధికారి తెలిపారు.

# మెడికల్ కాలేజ్‌లను పిపిపి విధానాన్ని రద్దు చేయాలి

**– పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి**



**వెల్దుర్తి, అక్టోబర్10,ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజ్‌లను పిపిపి విధానాన్ని రద్దు చేయాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.కర్నూలు నగరంలోని తన స్వగృహంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, వైకాపా ప్రజాప్రతినిధులతో కలిసి పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు,మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న 17 మెడికల్ కాలేజ్‌లను పిపి విధానాన్ని రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కమిటీ మెంబర్లు,అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు,మండల కన్వీనర్లు, జడ్పీటిసీలు,ఎంపిపిలు,వైస్ ఎంపిపిలు,సర్పంచులు, జిల్లాకార్యవర్గ సభ్యులు, పత్తికొండ తాలుకా అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల కార్యవర్గసభ్యులు,ఎంపిటిసిలు,వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపండుగతో గ్రామాల అభివృద్ధి

**కొత్తపల్లె, అక్టోబర్ 10, ప్రభాతవార్తః**

పల్లె పండుగతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని టిడిపి మండల కనీ ్వనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి అన్నారు.వారు శుక్రవారం మండలంలోని చిన్నగుమ్మడాపురం, శివపురం, సింగరాజు పల్లి గ్రామాల్లో ఎంపీడిఓ మేరి, ఏపీవో విమలమ్మ ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. పల్లెపండుగలో భాగమైన గోకులంషెడ్లుకు భూమి పూజ నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలోని చిన్నగుమ్మడాపురంలో మౌలాలి, సింగరాజుపల్లిలో నక్క జయన్న, శివపురంలో అన్వర్‌బాష, లక్ష్మీదేవి, కొత్తపల్లిలో శివకుమార్‌లకు మంజూరు అయిన గోకులం షెడ్లకు భూమిపూజ చేశారు. గోకులంషెడ్ల ద్వారా గ్రామాల్లో వున్న పశువులకు రక్షణగా ఉండేందుకు షెడ్లు ఉపయోగపడతాయన్నారు. గోకులం షెడ్లు మంజూరైన ప్రతి లబ్దిదారులు నిర్మాణం



చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్‌యాదవ్, మాజీ మండల కన్వీనర్ జడ్ వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి, కో క్లస్టర్ అమర్నాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.